**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. బీర్కూర్. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, దోంగ్లీ, మహమ్మద్‌నగర్, ఎల్లారెడ్డి మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి



### కామారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన

# మున్సిపల్ ఎన్నికలు

- ఎన్నికల నియమావళి అమలులోనే ఉంది ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద మున్సిపల్ ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి. ఎన్నికల సందర్భంగా ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జిల్లా పోలీసు శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేసింది.
ప్రత్యేకంగా సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మకంగా గుర్తించిన ప్రాంతాల్లోనూ ఒక్క చిన్న ఘటన కూడా జరగకుండా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మార్గదర్శకత్వంలో జిల్లా పోలీసు యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసింది. ముందస్తు ప్రణాళిక, నిఘా వ్యవస్థ బలోపేతం, నిరంతర పర్యవేక్షణ, ఫ్లాగ్ మార్చ్‌లు, సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాల మోహరింపు వంటి చర్యలతో ఎన్నికలు శాంతియుతంగా కొనసాగాయి.
జిల్లా ఎస్పీ స్వయంగా అన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద

- మిగతా 2లో..

### నిజామాబాద్ లో ప్రశాంతంగా మున్సిపల్

# ఎన్నికల పోలింగ్

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాద్, ఫిబ్రవరి 11 :**
నిజామాబాద్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా కొనసాగింది. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలో అన్ని చోట్ల పోలింగ్ మంగళవారం ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు చేరుకోవడం ప్రారంభించారు.

- మిగతా 2లో..





### మంజీరా నదిలో

# ఇసుక దొంగలు

- అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు
- అక్రమంగా ఇసుక తరలింపు
- అధికార పార్టీ అండ దండలతో
- అధికారులకు భారీ ఎత్తున కాసులు..?

2 లో



# మంజీరా నదిలో ఇసుక దొంగలు

కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11. (ప్రజాజ్యోతి)
జిల్లాలో ప్రకృతి సంపదలు కొల్లగొడుతూ కొంతమంది కోట్లు దండుకుంటుంటే మరొకవైపు మంజీరా నదిపై పడి కొంతమంది ఇసుక దొంగలు పగలు రాత్రి అనే తేడా లేకుండా అధికార పార్టీ అండదండలతో అక్రమ ఇసుక త్రవ్వకాలు రవాణా కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ సెలవు రోజులు వచ్చాయంటే ఒకవైపు కొండలపై, మరొకవైపు మంజీరా నదిపై మొరం మాఫియా, ఇసుక మాఫియా చెలరేగిపోతున్నారు. ముఖ్యంగా పొతంగల్ మండలం అంగార్గ మంజీరా నదిలో మంగళవారం అర్ధరాత్రి నుంచి భారీ ఎత్తున ఇసుక దొంగలు మంజీరా నదిలో పడి ఇసుక అక్రమంగా తవ్వకాలు జరుపుతూ, పెద్ద ఎత్తున ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్నారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం 10 గంటల వరకు 10 ట్రాక్టర్లను ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. అర్ధరాత్రి పూట మంజీరా నదిలో చొరబడి ఇసుక దొంగలు అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తూ దండిగా సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత శాఖ అధికారులకు నెల,నెలా కాసులు అందిస్తూ అక్రమ ఇసుక రవాణాకు తెర లేపారు. వీరికి అధికార పార్టీ అండదండలు ఉండడంతో వీరి ఇసుక అక్రమ ఇసుక దందా దర్జాగా కొనసాగిస్తున్నారు. అర్ధరాత్రి పూట భారీ శబ్దంతో వెళుతున్న ట్రాక్టర్ల ద్వారా ఇంట్లో నిద్రపోతున్న వారికి ఇబ్బందికరంగా మారుతుంది అంటూ అంగర్గ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు నిద్రపోవడానికి వీలు లేకుండా ట్రాక్టర్ల శబ్దాలు తో ఇబ్బందులు పడుతున్నారని వారి తల్లిదండ్రులు వెల్లడించారు. గ్రామం నుంచి విధులు కుండా పెద్ద ఎత్తున ట్రాక్టర్లలో ఇసుక తరలించకపోవడం వల్ల దుమ్ము ధూళితో తో బాధపడుతున్నామని అంగర్గ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా అంగబలం, అధికారబలంతో మంజీరా నదిలో చొరబడి అర్ధరాత్రి నుంచి తెల్లవారుజామున వరకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుంటే సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అంగర్గ గ్రామంలో ఇష్ట రాజ్యంగా ఇసుక దొంగలు మంజీరా నదిలో పడి అక్రమంగా ఇసుక త్రవ్వకాలు జరుపుతూ రవాణా సాగిస్తూ పెద్ద ఎత్తున డబ్బులు దండుకుంటున్న ఇసుక దొంగలపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తులు జిల్లా కలెక్టర్కు విజ్ఞప్తి చేస్తున్నారు.

## నిజామాబాద్ లో ప్రశాంతంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్

ఉదయం 9.00 గంటల సమయానికి సగటున 8.25 శాతం పోలింగ్ నమోదయ్యింది. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 6.49 శాతం, ఆర్మూర్ లో 11.05 శాతం, బోధన్ లో 14.24 శాతం, భీంగల్ లో 9.38 శాతం పోలింగ్ నమోదయ్యింది. ఉదయం 11 గంటల సమయానికి సగటు పోలింగ్ 22.54 శాతం జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 18.94 శాతం, ఆర్మూర్ లో 29.60 శాతం, బోధన్ లో 32.35 శాతం, భీంగల్ లో 31.09 శాతం పోలింగ్ నమోదయ్యింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి ఓటింగ్ అనూహ్యంగా పుంజుకుంది. సగటున 39.68 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 35.49 శాతం, ఆర్మూర్ లో 47.93 శాతం, బోధన్ లో 50.69 శాతం, భీంగల్ లో 51.53 శాతం పోలింగ్ నమోదయ్యింది. మధ్యాహ్నం మూడు గంటల సమయానికి సగటున 48.55 శాతం ఓటింగ్ జరుగగా, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 43.18 శాతం, ఆర్మూర్ లో 60.07 శాతం, బోధన్ లో 61.77 శాతం, భీంగల్ లో 63.65 శాతం పోలింగ్ నమోదయ్యింది.

కాగా, జిల్లా ఎన్నికల అధికారి, ఇలా త్రిపాఠి నిజామాబాద్ నగరంలోని ఎస్.ఎఫ్.ఎస్ స్కూల్, అర్సపల్లి పాఠశాల, మాలపల్లిలోని బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను, ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని రాం మందిర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ హైస్కూల్, పెర్కిట్ లోని జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, వీల్ చైర్ ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా? అని తనిఖీ చేశారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను కలెక్టర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అబ్జర్వర్ సీహెచ్.సత్యనారాయణ రెడ్డి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. కలెక్టర్ నేతృత్వంలో నాలుగు మున్సిపాలిటీల పరిధిలోనూ ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో మొత్తం 729 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధృవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. నిర్దేశిత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. ఈ నెల 13న ఉదయం 8.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కాగా, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి సైతం పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సీల్ చేసి, పోలీసు బందోబస్తు మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.

## దొంగ ఓట్ల కలకలం

కామారెడ్డి టౌన్ ఫిబ్రవరి 11 ప్రజా జ్యోతి
కామారెడ్డి పట్టణంలోని 8,9వార్డులో దొంగ ఓట్ల కలకలం చోటుచేసుకుంది. ఎనిమిదో వార్డులో 8వ వార్డులో ఒక వ్యక్తి దొంగ ఓటు వేసేందుకు వస్తున్నాడని బిజెపి నాయకులు అడ్డుకున్నారు, తొమ్మిదో వార్డులో సుమారు నాలుగు గంటల 30 నిమిషాల సమయానికి ఒక వ్యక్తి దొంగ ఓటు వేయడానికి వస్తున్నారని బిజెపి అభ్యర్థి బండారు నరేందర్ రెడ్డి బిజెపి అభ్యర్థి ఆరోపించారు, బిజెపి నాయకులు పోలింగ్ బూత్ నంబర్ 26 లో బిజెపి నాయకులు 2 ఓట్లు దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నించారని కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆరోపించారు. బిజెపి , కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య తోపులాట జరిగింది, శివయ్య పల్లికి చెందిన బీజేపీ కార్యకర్తకు రక్తస్రావం కావడంతో అక్కడికి చేరుకున్న



ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో ఇరు వర్గాలను చెదరగొట్టారు. రక్తస్రావమైన వ్యక్తిని జిహెచ్ఎంసి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇరు వర్గాలు నువ్వు దొంగ ఓట్లు వేయించావంటే నువ్వు దొంగ చెట్లు వేయించావని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.

## కామారెడ్డి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

కట్టుదిట్టమైన బందోబస్తు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, మొబైల్ పెట్రోలింగ్, క్విక్ రెస్పాన్స్ టీమ్‌ల ఏర్పాటు ద్వారా ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర, మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ ఇంకా పూర్తిగా ముగియలేదని, ఓట్ల లెక్కింపు (కౌంటింగ్) కార్యక్రమం కొనసాగాల్సి ఉందని తెలిపారు. అందువల్ల ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనే ఉంటుందని స్పష్టం చేశారు. ఎలాంటి సంఘ విద్రోహ చర్యలు, గందరగోళాలు లేదా చట్టవిరుద్ధ కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ తావు ఇవ్వబోమని హెచ్చరిస్తూ, నియమావళి ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.

మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా ముగియడం ప్రజాస్వామ్యానికి గొప్ప విజయంగా నిలిచిందని పేర్కొంటూ, ఈ విజయానికి సహకరించిన ప్రతి ఓటర్‌కు, ఎన్నికల అధికారులు, పోలీస్ సిబ్బంది, ఎన్నికల సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధులు



ఆర్మూర్, ఫిబ్రవరి 11: ఆర్మూర్ పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకొని యువతరానికి ఓటు హక్కు విలువను చాటిచెప్పారు. ఆర్మూర్ పట్టణంలోని 18వ వార్డులోనీ జర్నలిస్టు కాలనీలో నివసించే 96 సంవత్సరాల డీజే శివదాస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కుటుంబ సభ్యుల సహకారంతో వెళ్లి ఓటు హక్కును వినియోగించారు. అదేవిధంగా 36వ వార్డులో నివసించే 82 సంవత్సరాల సాత్ పూతే విటాబాయి, వెంకట్ కుటుంబ సభ్యుల సహకారంతో పోలింగ్ కేంద్రానికి వచ్చి వీల్ చైర్ పై పోలింగ్ కేంద్రంలోని సహాయకులతో వెళ్లి తమ ఓటు హక్కును వినియోగించారు. అనేకమంది వృద్ధులు, వికలాంగులు కుటుంబ సభ్యుల సహాయంతో పోలింగ్ కేంద్రానికి వచ్చి విల్ చైర్ లలో వెళ్లి ఓటు హక్కు సద్వినియోగం చేసుకున్నారు. ఓటు హక్కు విలువ గురించి చాటిచెప్పారు. అనేకమంది సమయం లేదనే సాకుతో పాటు నిర్లక్ష్యంతో ఓటు హక్కు వినియోగించుకోకుండా ఉన్నవారికి వీరు ఆదర్శంగా నిలిచారు. వృద్ధులు, వికలాంగులు విల్ చైర్ లపై వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవడాన్ని పలువురు అభినందించారు.

## ముంబయిలో ఘనంగా గురు తేగ్ బహాదూర్ 350వ శతాబ్ది మహాసభలకు తరలిరండి

**లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ పిలుపు..**

**15 లక్షల మందితో చారిత్రాత్మక వేడుకలకు సిద్ధం**






**గాంధారి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)**

ముంబయిలోని ఖార్‌గర్ నవి ముంబయిలో హింద్ ది చాదర్ గురు తేగ్ బహాదూర్ జీ 350వ శతాబ్ది సందర్భంగా అర్దాస్ మరియు భూమి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు అఖిల భారతీయ లబనా సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 28 మరియు మార్చి 1 తేదీలలో నిర్వహించనున్న ప్రధాన కార్యక్రమాలకు తొలిమీటింగ్, అర్దాస్, భూమి పూజలు జరగనున్నట్లు తెలిపారు. సుమారు 250 ఎకరాల విస్తీర్ణంలో ఈ మహా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన మహారాజులు, సంత్ పీఠాధిపతులు పాల్గొననుండగా, భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు ఆరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యే అవకాశముందని తెలిపారు. మహారాష్ట్ర సహాయనిధి చైర్మన్ రామేశ్వర్ నాయక్, బాబాజీలు, గురుద్వారా ముఖ్య పూజారులు పాల్గొననున్నారు. సుమారు 15 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. సిక్కు, శికల్ గిరి, బంజారా, లబనా, సింధు, మోర్య, బాల్మీకి తదితర సమాజాలకు చెందిన భక్తులు దేశవ్యాప్తంగా తెలంగాణ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాల నుండి భారీగా హాజరుకానున్నారు. అఖిల భారతీయ సిక్కు ధర్మ్ మహంత్ బాబా హర్నం సింగ్ మరియు జమ్మూ–కాశ్మీర్ ప్రాంతానికి చెందిన భక్తులు కూడా ఈ వేడుకల్లో పాల్గొననున్నట్లు తాన్ సింగ్ నాయక్ పేర్కొన్నారు. ఈ మహోత్సవం దేశవ్యాప్తంగా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంటోందని ఆయన తెలిపారు.

# అసోమ్ హక్కుల దివిటి ఫోంగ్లో

**– ఫిబ్రవరి 12 శంభు ధన్ ఫోంగ్లో వర్ధంతి**

**రామారెడ్డి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

మరుగున పడిన అనేకమంది భారతీయ స్వాతంత్ర్య సమరయోధులలో వీర్ సెంగ్యా శంభుధన్ ఫోంగ్లో ఒకరు. బ్రిటిష్ వలస రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన భారతీయ ఆదివాసీ వీరయోధుడు ఫోంగ్లో. అతను అస్సాంలోని ప్రస్తుత దిమా హసావో జిల్లాలోని ఉత్తర కాచర్ హిల్స్ లోని లాంగ్ ఖోర్ అనే చిన్న గ్రామంలో 1850, మార్చి16న జన్మించాడు. బాల్యం నుండి శంభుధన్ ఎల్లప్పుడూ తన ప్రజల సంక్షేమం గురించి శ్రద్ధ వహించేవాడు. గతంలో అంటే 1832లోనే బ్రిటిష్ వారు తొలిసారి కాచర్ ను స్వాధీనం చేసుకున్నప్పటి విషయాన్ని తెలుసుకొని అతను చాలా బాధపడ్డాడు. ఆ తరువాత వారు డిమాసా భూభాగాన్ని కూడా ఆక్రమించడమే కాకుండా 'విభజించు పాలించు' వ్యూహాన్ని అమలు చేశారు. ఇలా డిమాసా భూభాగాన్ని స్వాధీనం చేసుకున్న బ్రిటిష్ వారు కనీసం అక్కడి స్థానికుల హృదయాలను కూడా గెలుచుకోలేకపోయిన అమానవీయతను ఫోంగ్లో గమనించాడు. ఇటువంటి దుశ్చర్యలు క్రమంగా బ్రిటిష్ పాలనపై తిరుగుబాటుకు దారితీశాయి.

బానిసలుగా జీవించకూడదని..!

1832లో బ్రిటిష్ వారు సదరన్ క్యాచర్ ను మరియు 1854లో ఉత్తర కాచర్ ను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. అప్పటి నుంచి వారి పాలనలోనే మగ్గుతున్న ఈ చర్యలను ఫోంగ్లో తీవ్రంగా వ్యతిరేకించాడు. అస్సాం ప్రజలను పాలించే హక్కు బ్రిటిష్ వారికి లేదని, స్వదేశీయులను నిర్వీర్యం చేసేందుకే ప్రాదేశిక ఎత్తుగడలు జరుగుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డాడు. స్వదేశీయులు స్థానికంగా స్వేచ్ఛను కోల్పోతే సహించేది లేదని హెచ్చరించాడు. 'స్వేచ్ఛను కోల్పోవడం అంటే బానిసత్వాన్ని స్వీకరించడం కదా! అని ఆవేశపడ్డాడు. కష్టాలు ఎన్నైనా భరించవచ్చు కానీ బానిసత్వం అలా కాదు కదా! అస్సాం ప్రజలు బానిసలుగా విదేశీయుల క్రింద జీవించడం ఆత్మగౌరవం కోల్పోవడమే. కాబట్టి ఒక విదేశీ శక్తి తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంలో ప్రజలెవరు వారికి సహకరించకూడదు' అని ఫోంగ్లో ప్రచారం నిర్వహించాడు. ప్రజలను నిరసనలు తెలపడానికి మరియు అధికారులను ప్రతిఘటించడానికి అతను ఉత్తర కాచర్ హిల్స్ గుండా విస్తృతంగా పర్యటించాడు. దారి పొడవునా పరిచయాలు, మద్దతుదారులను కూడగట్టుకున్నాడు.

మద్దతుదార్లను కూడగట్టుకుని...!



ఫోంగ్లో తగినంత మంది యువకులను సేకరించి ఒక విప్లవ శక్తులను కూడగట్టి అతను మైబాంగ్ లో వారికి శిక్షణ ఇవ్వడం ప్రారంభించాడు. బ్రిటిష్ ప్రభుత్వం శంభుధన్ వ్యూహం ఎత్తుగడల గురించి తెలుసుకొని ఆందోళన చెందింది. సైన్యం కూడా కఠినంగా స్పందించింది. గుంజుమ్ సబ్ డివిజనల్ అధికారి సైన్యాన్ని పిలిపించి శంభుధన్ పేరు మీద అరెస్ట్ వారెంట్ జారీ చేశాడు. అతడిని అరెస్టు చేసేందుకు సైన్యాన్ని మైబాంగ్ కు పంపించాడు. శంభుధన్ దృష్టికి ఈ విషయం తెలియగానే, వెంటనే తన సైన్యాన్ని ఏర్పాటు చేసి మైబాంగ్ లోని తన శిబిరంపై దాడి చేసిన బ్రిటిష్ అధికారులను కొందరిని చంపాడు. తదుపరి ఎన్ కౌంటర్లలో, బ్రిటిష్ సైన్యం శంభుధన్ కూడగట్టుకున్న బలాన్ని మరియు శక్తిని పసిగట్టింది. చివరికి బ్రిటిష్ వారు అతనిని ద్రోహపూర్వకంగా ఓడించారు. నార్త్ కాచర్ హిల్స్ లోని లోతైన అడవిలో పట్టుబడి, బ్రిటిష్ సైన్యం దాడికి గురయ్యాడు. అక్కడి అడవిలోనే లోతైన గాయాలతో 1883, ఫిబ్రవరి 12న శంభుధన్ ఫోంగ్లో అమరుడైనాడు. అసోమ్ వాసుల హక్కుల కోసం పోరాడిన శంభుధన్ ఫోంగ్లోను "ది అన్ టోల్డ్ హీరో ఆఫ్ ఇండియాస్ ఫ్రీడమ్ స్ట్రగుల్" అని పిలుస్తున్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు పోతంగల్ కలాన్ విద్యార్థిని ఎంపిక



**గాంధారి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్. భాగ్యరేఖ రాష్ట్ర స్థాయి సీఎం కప్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. కామారెడ్డి జిల్లాలోని భిక్నూర్ గర్ల్స్ హై స్కూల్‌లో నిర్వహించిన బాలికల నెట్‌బాల్ సెలెక్షన్ పోటీల్లో ఆమె ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారు. ఈ విషయాన్ని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ జిల్లాలో ఫిబ్రవరి 20 నుంచి 23 వరకు నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో భాగ్యరేఖ పాల్గొననున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడంతో విద్యార్థినిని పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ అనుశ్రీ బాలరాజు, ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, గ్రామస్తులు, యువకులు అభినందించారు. భాగ్యరేఖ రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు.

## కామారెడ్డి 9వ వార్డులో ఉద్రిక్తత బిజెపి నాయకులకు గాయాలు

**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 11. (ప్రజాజ్యోతి)**



కామారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం 9 వ వార్డులో విఆర్కె జూనియర్ కళాశాల వద్ద దొంగ ఓటు వేయటానికి వచ్చిన వారిని అడ్డుకున్నందుకు బీజేపీ కార్యకర్తలపై ప్రత్యర్థి పార్టీ పార్టీ నాయకులు వారిపై దాడి చేశారు. దీంతో అతనికి గాయాలయ్యాయి. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువు వర్గాల వారిని చేరగొట్టడంతో పరిస్థితి అదుపులోకి తీసుకొచ్చారు.

## నూతన పంప్ సెట్ ప్రారంభం

**సర్పంచ్ బండి ప్రవీణ్**

**రామారెడ్డి ఫిబ్రవరి 11 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి గ్రామంలోని 14వ వార్డులో నీటి సమస్య పరిష్కారం కొరకు స్పందించిన పాలకవర్గం, బుధవారం సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, వార్డ్ మెంబర్ లు లక్కాకుల శేఖర్, జీరు గారి రాజేందర్,ల ఆధ్వర్యంలో నూతన బోరు మోటర్ ప్రారంభించడం జరిగింది. కాలనీ సభ్యులు బండ్ల రాజు. లక్ష్మణ్,ఒగ్గు ప్రకాష్,ఒగ్గు మల్లేష్, బండ్ల బాలయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించినందుకు వార్డు సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.



# మాజీ ఎమ్మెల్యే సురేందర్ అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి11(ప్రజాజ్యోతి):**
ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎన్నికల నిబంధనలు తుంగలో తొక్కరాని,ఆయన అనుచరులతో పోలింగ్ కేంద్రాలకు ఏలా వెళ్తారని పోలీసులకు ప్రశ్నిస్తే,మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను అక్రమ అరెస్టు చేసి నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ కు తరలించారు.దింతో మాజీ ఎమ్మెల్యే అరెస్టును నిరసిస్తూ నాగిరెడ్డిపేట్ లోని జాతీయ రహదారిపై బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రాస్తారోకో చేపట్టారు.సీఎం డౌన్,పోలీసులు డౌన్ అంటూ నినాదాలు చేశారు.అక్రమంగా అరెస్ట్ చేసిన మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.దింతో రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి.అనంతరం వారు నాగిరెడ్డిపేట్ మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లారెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో ఒడిపోతున్నామని భయంతో దౌర్జన్యానికి దిగుతున్నారని, పోలింగ్ కేంద్రాలకు ఎమ్మెల్యే మదన్ మోహన్ వెళ్లడం విరుద్ధమని ప్రశ్నించినందుకు మాజీ ఎమ్మెల్యేను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎన్నికల ఉల్లంఘన చేశాడంటూ ప్రభుత్వ బాధ్యతల్లో ఉన్న పోలీసు అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్న మేము చూస్తూ ఊరుకోవాలా అధికారులు,పోలీసులు ఎమ్మెల్యేకు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారంటూ ఆరోపణలు వ్యక్తం చేశారు.ఏ అధికారంతో ఎమ్మెల్యేను పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించారని ఎన్నికలవేళ 144 సెక్షన్ అమలులో ఉండగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వారి అనుచరులతో పోలింగ్



కేంద్రాలకు ఎలాంటి అనుమతి లేకుండా ఎలా వెళ్తారని,పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్ కోసమే ఎమ్మెల్యే ప్రయత్నిస్తుంటే దానికి మేము అడ్డుపడితే ఏ విధంగా అరెస్టు చేస్తారని,ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని ఆరోపించారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదని కానీ ప్రజాస్వామాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కానీ ఎల్లారెడ్డిలో అరాచక పాలన కొనసాగుతుందని,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చట్టాన్ని తన చేతిలో తీసుకొని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని ప్రయత్నిస్తున్నారన్నారు.ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో ఎగిరేది గులాబీ జెండా ధీమా వ్యక్తం చేశారు.పోలింగ్ఈ అనంతరం సాయంత్రం 5గంటలకు మాజీ ఎమ్మెల్యేను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో రైతుల ఆత్మహత్యలు

- రైతుభరోసా కు రామ్ రామ్
- రైతులకు అందని సంక్షేమ పథకాలు
- పేరుకు ప్రజా పాలన - విలువకు నోచుకోని రైతు
- యూరియా యాప్ నిలిపివేయాలి
- పాత పద్ధతుల్లో యూరియా సరఫరా చేయాలి
- రైతు సమస్యల పరిష్కారంలో భాగంగా రైతు సంఘాల డిమాండ్

**కామారెడ్డి (ఆర్ సి) బిక్కనూరు, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)**
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో గర్వంగ ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న రాష్ట్రంలో, ఒక కాపలా దారికి ఇచ్చే గౌరవం రైతుకు దక్కట్లేదు. కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల గోసలు వర్ణనాతీతం అని తెలంగాణ రైతు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు న్యాయం జరిగే వరకూ, రైతు భరోసా, రైతు బీమా పట్ల, రైతు సంక్షేమ పథకాలు ప్రతి రైతుకు అందే వరకు రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచైనా పోరాడుతామని తెలిపారు. రైతులు రాజును చేస్తామన్న మాటను నిలబెట్టుకొని ఉంటే ఈ రోజు అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వచ్చేది కాదని, పంట వేసిన దగ్గర నుండి ధాన్యం అమ్ముడు అయ్యేవరకు ప్రతి చోటా రైతు నష్టపోతున్నాడని, ముఖ్యంగా ఇటీవల ప్రవేశపెట్టిన యూరియా యాప్ లాంటి అధునాతన పద్ధతులు రైతులకు అర్థం కాక ఇబ్బందులకు గురవుతూ, సకాలంలో పంటకు యూరియా దొరకక, పెట్టిన పెట్టుబడి రాక అప్పులపాలై ఆత్మహత్యలకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతుల పట్ల



ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రైతుల కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి రైతు సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని డిమాండ్ చేశాడు.

# బీసీ విద్యార్థుల పై రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు

- బీసీ సంక్షేమ శాఖ ప్రిమిటిక్స్ స్కాలర్షిప్ దరఖాస్తుల స్వీకరణ నిలిపివేత
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు దరఖాస్తుల కొనసాగింపు
- ఆందోళనలో బీసీ విద్యార్థులు - కలెక్టరేట్ చుట్టూ తిరిగిన మోక్షం లేదు

**కామారెడ్డి (ఆర్ సి)ఫిబ్రవరి 11 భిక్కనూరు ప్రజాజ్యోతి**
బీసీ విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రిమటిక్ స్కాలర్షిప్ నిలిపివేత పై ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివ శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న, బీసీ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు దరఖాస్తుల నిలిపివేత పై తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. తెలంగాణలోని అట్టడుగు వర్గాల బీసీ వారికి న్యాయం చేయాలని ఆలోచన ఉంటే, ప్రభుత్వం వెంటనే దరఖాస్తులను తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాడు. ఉపకార వేతనాలపై ఆధారపడి చదువుతున్న పేద, బీద విద్యార్థుల ఆశలను, కలలను కాలరాయొద్దని, బీసీ బిడ్డలను నడిరోడ్డుపై వదిలేయొద్దని. సమస్యల వలయంగా మారిన ఈ ఉపకార వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశాడు. బీసీ విద్యార్థుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుంటే విద్యార్థుల సంఘాలతో ఆందోళన చేపడతానని హెచ్చరించాడు.



## ఇంటర్ విద్యార్థులకు రక్షణ దళాల్లో అవకాశాలపై అవగాహన సదస్సు



**గాంధారి, ఫిబ్రవరి 11 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఉదయ డిఫెన్స్ అకాడమీ, కామారెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్‌తో పాటు పోలీస్ విభాగాల్లో ఉన్న ఉద్యోగావకాశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉదయ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ పి. రాజేశ్వర్ (రిటైర్డ్ ఆర్మీ సైనికుడు), కళాశాల ప్రిన్సిపల్ గంగారం, ఆర్మీ సైనికుడు మరియు లబనా యువకుడు బస్సి రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అకాడమీకి చెందిన విద్యార్థులు మహేందర్, సురేష్, శ్రీకాంత్ తదితరులు కూడా పాల్గొన్నారు.సదస్సులో భాగంగా రక్షణ దళాల్లో చేరేందుకు అవసరమైన విద్యా అర్హతలు, శారీరక ప్రమాణాలు, ఎంపిక విధానం, రాత పరీక్షలు, ట్రైనింగ్ ప్రక్రియపై సమగ్ర వివరాలు వెల్లడించారు. అదేవిధంగా ఎస్సై, కానిస్టేబుల్ నియామకాల విధానం, సన్నద్ధతపై విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించారు. యువత దేశ సేవలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

## మినీ వాటర్ ట్యాంక్‌లను శుభ్రపరచిన సిబ్బంది




**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 11**
బీబీపేట మండల కేంద్రంలో బుధవారం రోజున గల్లీలలో ఉండే వాటర్ ట్యాంక్ ల వద్ద పేరుకుపోయినటువంటి పాకూర్ మరియు చెత్తాచెదారాన్ని తీసివేసి శుభ్రం చేయించడం జరిగింది ఈ సందర్భంగా వార్డు మెంబర్ అసిఫ్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్నటువంటి వాటర్ ట్యాంకులు శుభ్రంగా ఉంచుకోవాలని లేకుంటే మనకు ఆరోగ్య సమస్య వస్తాయని మన ఇల్లు ఏలా శుభ్రంగా ఉంచుకుంటామో మన చుట్టుప్రక్కల కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రమేష్ వార్డు మెంబర్ మొహమ్మద్ ఆసిఫ్ కారోబార్ సిద్ధరాములు వాటర్ మెన్ నర్సింలు సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ప్రశాంత పోలింగ్ నిర్వహణలో బాధ్యతగా పోలీస్ శాఖ

**ఆర్మూర్ పిబ్రవరి11(ప్రజాజ్యోతి)**
ఆర్మూర్ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతగా ముగియడం తో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా పోలీస్ లు పోలింగ్ బూతుల వద్ద గట్టి బందొబస్తూ నిర్వహించడం జరిగింది అర్మూర్ ఏసీపీ, సి ఐ ,లు ప్రతి ఒక పోలింగ్ బూత్ ను సందర్శించి మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా చూసారు. వారికున్న బందోబస్తూ తో ప్రశాంతంగా విధులు నిర్వహించారు.ఓట్ల లెక్కింపు 13 పిబ్రవరి రోజు ఉంటుంది ఆరోజు కూడా గట్టి బందోబస్త్ ఉండేలా ఏర్పాట్లు చేస్తాం మాకు సహకరించినా ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరుపున కృతజ్ఞతలు


# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇందూరు చంద్రశేఖర్ పై దాడి చేయడం అమానుషం

**రుద్రూరు మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**

**ముస్లిం సోదరులపై దురుసు పదలతో దూషించిన కాసుల బాలరాజు వైఖరి మార్చుకోండి**

**బాన్సువాడలో కాసుల బాలరాజు రౌడీయిజానికి పరాకాష్టగా మారారు**

**కాసుల బాలరాజును కాంగ్రెస్ పార్టీ నుంచి వెంటనే సస్పెండ్ చేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం**





**బోధన్ ఆర్సి ప్రజా జ్యోతి**

బాన్సువాడ పట్టణంలోని జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో 5వ వార్డులో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజు శ్రీమతిని ఘోరంగా ప్రజలు ఓడించాలని ఎందుకంటే బాన్సువాడ పట్టణంలో కాసుల బాలరాజు రౌడీయిజంకి పరాకాష్టగా మారారు అని, ఒక విందు కార్యక్రమానికి పోయి వస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూరి చంద్రశేఖర్ పై రౌడీయిజం చేసి దాడి చేయడం అమానుష్యమని, ఇలాంటి వ్యక్తిని వెంటనే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరికలు చేశారు. సోమవారం రాత్రి బాన్సువాడ పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ పై కాసుల బాలరాజు ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ దాడి చేయడానికి నిరసనగా రుద్రూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, ఈ వ్యక్తులు మునిసిపల్ ఎన్నికల లో గెలిపిస్తే మరింత రౌడీయిజం పెరిగే అవకాశం ఉందని వీరిని వెంటనే సస్పెండ్ చేయాలని వారు అన్నారు. తాడ్కోలు గ్రామ సమీపంలో ఒక విందు కార్యక్రమంలో వెళ్లి వస్తున్న ఒక సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందూరు చంద్రశేఖర్ పై కాసుల బాలరాజు దాడి చేయడం చాలా దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారితో పాటు ఉన్న ముస్లిం సహోదరులపై దురుసు పదాలతో దూషించిన కాసుల బాలరాజు పై వెంటనే అధిష్టానం చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరికలు చేశారు. రాత్రిపూట విందు కార్యక్రమానికి హాజరై ఇంటికి తిరుగు ప్రయాణంలో ఉన్న ఇందూరు చంద్రశేఖర్ చేతుల లో పైసలు పెట్టి, పైసలు పంచుతున్నారు అని నిందలు వేసి ఆయనపై అకారణంగా కక్షపూరితంగా దాడులు చేయడం చాలా దారుణమని ఇలాంటి నీచ బుద్ధి కలిగిన కాసుల బాలరాజు పై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం లో అదేవిధంగా రుద్రూర్లో ఒకవేళ చర్యలు తీసుకొని పక్షంలో కాసుల బాలరాజును తిరగనివ్వబోమని హెచ్చరికలు చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ను పరామర్శించడం జరిగింది. బాన్సువాడ పట్టణంలో ఇందూరి చంద్రశేఖర్ని రోడ్లపై తిరగవద్దు అని చెప్పడానికి కాసుల బాలరాజు ఎవరు ,బాన్సువాడ పట్టణం కాసుల బాలరాజ్ కు సంబంధించిన సొత్తు కాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన, రుద్రూరు మండల కేంద్రంతో పాటు చుట్టుపక్క గ్రామాల చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# బోధన్ లో పోలింగ్ తీరును పరిశీలించిన సబ్ కలెక్టర్





**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

పట్టణంలోని 38వార్డులకు మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ తీరును పరిశీలించారు. బుధవారం ప్రత్యేక తనిఖీ బృందం, సీడీపీఓ పద్మ తో కలిసి సబ్ కలెక్టర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగేలా విధులు చేపట్టాలని సిబ్బంది కి ఆదేశించారు.

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉంటూ టిఆర్ఎస్ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్‌తో డబ్బులు పంచడం సమంజసమా

**-ఐదో వార్డ్ లో టిఆర్ఎస్ పార్టీతో కలిసి డబ్బులు పంచుతున్న ఇందూరి చంద్రశేఖర్ని పట్టుకొని పోలీస్ స్టేషన్కు అప్పగించి కేసు నమోదు చేయడం జరిగింది**

**-కాంగ్రెస్ పార్టీలో ఉంటూ టిఆర్ఎస్ పార్టీతో చేతులు కలిపి కాంగ్రెస్ ఓటమికి కుటిలయత్నం చేస్తున్న ఇందూరి చంద్రశేఖర్ కు తగిన గుణపాఠం చెప్తాం**

**-తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్న ఇందూర్ చంద్రశేఖర్ తన వైఖరిని మార్చుకోకపోతే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చేస్తాం**

**బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి**

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల లో భాగంగా సోమవారం ఐదు గంటలకు ప్రచారం ముగిసింది. అయితే రాత్రిపూట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉంటూ ఇందూరు చంద్రశేఖర్ బాన్సువాడ పట్టణంలోకి వచ్చి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ తో కలిసి ఐదో వార్డులో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థిని ఓడించడం కోసం డబ్బులు పంచడం ఎంతవరకు సమంజసం, కాంగ్రెస్ పార్టీపై కక్షగట్టి టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ తో చేతులు కలిపి, కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్న ఇందూరు చంద్రశేఖర్ తన వైఖరి మార్చుకోవాలని లేని పక్షంలో తగిన గుణపాఠం చెప్తామని ఆగ్రోస్ ఇండస్ట్రియల్ రాష్ట్ర చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ బాన్సువాడ పట్టణంలోని ఐదో వార్డులో తిరగడం ఏమిటి, పైసలు పంచడం ఏమిటి, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో చేతులు కలపడం పార్టీకి ద్రోహం చేసినట్టు కాదా అని ఆయన ప్రశ్నించడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలమంచిలి శ్రీనివాస్ తో చేతులు కలిపి డబ్బులు పంచుతున్న సమయంలో తాము పట్టుకోవడం జరిగిందని, కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేస్తున్న ఇందూరు చంద్రశేఖర్ను పోలీస్ స్టేషన్కు వెళ్లి అప్పగించడం జరిగిందని, ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా



డబ్బులు పంచుతున్న ఇందూరు చంద్రశేఖర్ పై ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీతో చేతులు కలపడం కాంగ్రెస్ పార్టీకి ఏనలేని మచ్చ తెస్తున్నారని ఇలాంటి వ్యక్తిపై అధిష్టానం కు ఫిర్యాదు చేస్తున్నామని ,చేసినట్టు ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసే వారు ఎంతటి వారైనా సహించేది లేదని, ఎన్ని కుట్రలు చేసినా బాన్సువాడ నియోజకవర్గంలో జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని ఆయన అన్నారు.

# ఇండ్లు కూలగొట్టుకున్న ప్రజలకు 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రజాప్రభుత్వం ఆదుకుంటుంది

**కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్**



**మోర్తాడ్ ఫిబ్రవరి 11(ప్రజా జ్యోతి)**

మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంనికి చెందిన యామ రాధిక గంగ మోహన్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశని బుధవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదింటి కలలను నెరవేరుస్తుంది గత ప్రభుత్వం ఎన్నికల సమయంలో 3 లక్షల డూప్లికేట్ ప్రొసీడింగ్ లు ఇచ్చి మోసం చేసిందని ఆ మోసాన్ని నమ్మిన ప్రజలు తాము ఉంటున్న గూడును కూడా కూలగొట్టుకొని రోడ్డున పడ్డారు కాని ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే అలాంటివారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించిందని అన్నారు

బీఆర్ఎస్ ప్రభుత్వ మోసం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అక్కున చేర్చుకొని ఆదుకొందని సునీల్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రైవేటు ఫర్టిలైజర్ ఏజెన్సీ వారు రైతులకు ఇబ్బంది పెడుతున్నారు

## యూరియాను దాచుకుంటూ బ్లాక్లో విక్రయిస్తున్న కోటగిరి లోని ఫర్టిలైజర్ నిర్వాహకులు





**బోధన్ ఆర్సి , ప్రజా జ్యోతి**

నిజాంబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ప్రైవేట్ ఫర్టిలైజర్ ఏజెన్సీ నిర్వాహకులు రైతులకు యాప్ లో అప్లై చేసుకున్న వారికి యూరియా ఇవ్వాల్సి ఉండగా ఇయ్యకుండా, లేవని, కుంటి సాకులు చెబుతూ, దాచుకుంటూ బ్లాక్లో విక్రయించడానికి అనగా అధిక రేట్లకు విక్రయించడానికి సన్నద్ధం అవుతున్నారని రైతులు మండిపడుతున్నారు. దీంతో రైతులు యూరియా కోసం ప్రతిరోజు ఆందోళన చేస్తున్నారు . ప్రైవేటు ఫర్టిలైజర్ షాపు ఎదుట ఉదయం నుంచి సాయంత్రం వరకు పడి కాపులు కాస్తూ నిరీక్షణ చేస్తూ ఇబ్బంది పాలు అవుతున్నప్పటికీ కనికరించడం లేదని దీనిపై వ్యవసాయ శాఖ అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని రైతులు అంటున్నారు. నిర్వాహకులు మాత్రం ఇవ్వకుండా కాలయాపన చేస్తూ రైతులకు తీరని మోసం చేస్తున్నారని రైతులు ఆందోళన చేస్తున్నారు. యూరియా కోసం రైతుల ఇబ్బందులు పడుతున్న వైనం నెలకొంటుంది. కోటగిరి గ్రామంలో యూరియా కోసం రైతులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు .యాప్ ద్వారా బుక్ చేసిన కూడా కొంతమంది డీలర్లు రైతులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారు. దాని గురించి కోటగిరి మండల ఏవో తో బాన్స్వాడ నియోజకవర్గ తోట శ్రీకాంత్ మాట్లాడడం జరిగింది వారికి యూరియాను ఇప్పించడం కూడా జరిగింది.

కోటగిరిలో బుధవారం ఉదయం రైతుల కోసం ఏవో తో మాట్లాడి ప్రైవేటు ఎరువుల దుకాణం దారులు దాచుకున్న వైనంపై రైతులు కన్నెర్ర చేస్తున్నారు. యూరియాను చిన్న సన్న కారు రైతులకు ఇప్పించి వారి మెప్పును బాన్సువాడ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోట శ్రీకాంత్ పొందటం జరిగింది. ఆయన చేసిన సేవల పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవలో ప్రజాసేవలో ముందుంటానని ఎవరికి ఎప్పుడు ఆపద వచ్చిన వెంట ఉండి వారి యొక్క కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని తెలిపారు.

# డివిజన్-3లో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే దంపతులు





## ప్రతి ఓటరు ముందుకు రావాలి: భూపతిరెడ్డి

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 11 (ప్రజా జ్యోతి )**

తెలంగాణ ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో డివిజన్-3 పరిధిలోని బూత్ నంబర్ 24, గూపన్ పల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సతీమణి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ.. ఓటు హక్కు రాజ్యాంగం ప్రసాదించిన అమూల్యమైన హక్కు అని, ప్రతి ఒక్కరూ దాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సరైన అభ్యర్థిని ఎన్నుకోవడం ద్వారా నిజామాబాద్ అభివృద్ధికి బాటలు వేయవచ్చని పేర్కొన్నారు.

ప్రతి ఓటరు తప్పక పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయాలని, పోలింగ్ శాతం పెరగాలని ఆకాంక్షించారు. మున్సిపల్ ప్రజలకు ఎన్నికల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ పోలింగ్ ముగిసింది, కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్!

తెలంగాణలో ఉత్కంఠభరితంగా సాగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలోని 7 నగర కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఓటింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్న ఓటర్లందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. కొన్ని చోట్ల స్వల్ప ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పటికీ, మొత్తంగా ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 2,569 మున్సిపల్ వార్డులు, 412 కార్పొరేషన్ డివిజన్లలో అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. ఈ నెల 13వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 136 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. అదే రోజు మధ్యాహ్నానికల్లా ఫలితాలపై స్పష్టత రానుంది. అనంతరం 16వ తేదీన మేయర్లు, మున్సిపల్ చైర్మన్ల ఎన్నికలు జరగనున్నాయి. ఫలితాల కోసం రాజకీయ పార్టీలు, ప్రజలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.




# అగ్నిప్రమాదంలో వృద్ధురాలి మృతి

**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 11 (ప్రజా జ్యోతి)**

మోపాల్ మండలంలోని న్యాల్కల్ గ్రామానికి చెందిన బల్గురు బోజవ్వ (75) అగ్నిప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు అందించిన వివరాల ప్రకారం, జనవరి 20న రాత్రి సుమారు 11 గంటల సమయంలో బోజవ్వ తన ఇంటిలో చలి మంట కాగుతుండగా ప్రమాదవశాత్తూ చీరకు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో ఆమె కాళ్లు, కడుపు భాగంలో తీవ్ర కాలిన గాయాలు అయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు ఆమెను ప్రభుత్వ ఆసుపత్రి, నిజామాబాద్‌కు తరలించి చికిత్స అందించారు.అయితే చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం ఆమె మృతి చెందినట్లు మృతురాలి మనవడు బల్గురు సతీష్ కుమార్ ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ముగ్పాల్ ఎస్ హెచ్ ఓ తెలిపారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# పోలింగ్ కేంద్రంలో వృద్ధుడికి అస్వస్థత

## త్వరిత చర్యతో ఆసుపత్రికి తరలించిన పోలీసులు





**నిజామాబాద్ రూరల్: ఫిబ్రవరి, 11 (ప్రజా జ్యోతి)**

నగరంలోని ఒక పోలింగ్ కేంద్రం వద్ద బుధవారం ఓ వృద్ధుడు అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై కిందపడిపోయాడు. ఈ ఘటనను గమనించిన జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది వెంటనే స్పందించారు.వృద్ధుడిని జాగ్రత్తగా స్ట్రెచర్‌పై పడుకోబెట్టి, అక్కడికి చేరుకున్న అంబులెన్స్ వరకు మోసుకెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం సమీప ఆసుపత్రికి తరలించారు.ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నప్పటికీ మానవత్వంతో వ్యవహరించి వృద్ధుడి ప్రాణాలను కాపాడేందుకు పోలీసులు చూపిన అప్రమత్తతపై స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# మందర్న నుంచి భారీగా ఇసుక తరలింపు

బోధన్ ఆర్ సి ప్రజా జ్యోతి

నిజామాబాద్ జిల్లా సాలూరు మండలం మందర్న మంజీరా వాగు నుంచి బుధవారం రాత్రి 10:00 నుంచి ట్రాక్టర్లు ఇతర వాహనాల ద్వార ఇసుక త్రవ్వకాలు చేస్తూ రవాణా చేస్తూ విక్రయాలు చేస్తున్న వైనం పలువురుని నువ్వేరా పరుస్తుంది, అయితే ప్రధాన రహదారి గుండా వెళ్ళటం వల్ల పక్కనున్న నివసపు జనం తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని దుమ్ము ,దులి ఇంట్లోకి పడుతుందని, ప్రజలకు కంటికి కునుకు లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్టు పలువురు తెలుపుతున్నారు. ప్రతిరోజు రాత్రి భారీగా ఇసుక తరలింపు జరుగుతున్న పట్టించుకునే నాధులు కరువయ్యారని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు

